Telugu Modal Paper

తెలుగు

(నమూనా ప్రశ్న పత్రం)

గరిష్ఠ మార్కులు: 100. సమయం: 3 గంటలు

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచించడం జరిగింది

(iii) ప్రతి బహుళైచ్ఛిక ప్రశ్నకు ఒక్కొక్క మార్కు.

(అ) విభాగం

ప్రశ్నసంఖ్య 1. క్రింది ప్రశ్నలకు నాలుగు సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి, దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.10X1= 10 మార్కులు

1. 1. వజ్రాయుధం ఎవరి వల్ల లభించింది?.(. )

(అ) దధీచి. (ఆ) కశ్యపుడు.(ఇ) ఇంద్రుడు. (ఈ) బృహస్పతి.

1.2 కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చిన సమాధానాన్ని ఎన్నుకోండి ? (. )

(i) కృతి (ii) కొనియాడు (iii) కుడ్యము (iv) కథ
(అ) (i) ,(ii) , (iii) , (iv) (ఆ) (iii),(ii),(iv),(i) (ఇ) (ii),(iii),(iv),(i) (ఈ) (iv),(iii), (i), (ii)

1.3.ఒలింపిక్ క్రీడల ప్రధాన లక్ష్యం.(. )

(అ) బలప్రదర్శన.(ఆ) అంతర్జాతీయ సమానత్వం.(ఇ) అంతర్జాతీయ మైత్రి.(ఈ) అంతర్జాతీయ సహనత.

1.4. 'వసుమతీశుడు' అనే పదంలోని సంధి (. )

(అ) గుణసంధి. (ఆ) సవర్ణదీర్ఘ సంధి. (ఇ) వృద్ధి సంధి. (ఈ) యణాదేశ సంధి.

1.5 శివతాండవం' రాసిన కవి (. )

(అ) చిలకమర్తి. (ఆ) పుట్ట పర్తి .(ఇ) గురజాడ. (ఈ) కందుకూరి

1.6. 'దుర్గాబాయికి' కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిరుదు ( .        )

(అ) పద్మ భూషణ్.(ఆ) పద్మశ్రీ. (ఇ) గౌరవ డాక్టరేట. (ఈ).పద్మ విభూషణ్.

1.7. 'దారువు' అనే పదానికి అర్థం.(.        )

(అ) మట్టి.(ఆ)కొయ్య . (ఇ) లోహం.(ఈ) రంగు

1.8. 'పరిమళం' అంటే ఏమిటి ? (.        )

(అ) పవిత్రం.(అ) విలాసం.(ఇ) భూమి.(ఈ) సువాసన

1.9. ఇండియన్ సైన్స్ కాంగ్రేస్ 37వ  వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?. (.    )

అ) పూనా. (ఆ) డిల్లీ.(ఇ) కలకత్త. (ఈ) హైదరాబాదు.

1.10 కొలంబో నుండి బయలు దేరిన తర్వాత పార్వతీశం చూడని ఆహార పదార్థం ఏమిటి? (.        )

(అ) రొట్టె. (ఆ ) అన్నం.(ఇ) కోడిగుడ్డు.(ఈ) చేపలు.

ప్రశ్నసంఖ్య 2. క్రింది వాక్యాల్లోని భావార్థం / సమాధానం అవునో, కాదో నిర్ణయించండి 5x1= 5 మార్కులు

2.1. 'ప్రశస్తి' అను పదానికి అర్థం కీర్తి .(అవును | కాదు )

2.2. 'నిత్యాపము' అనేది ఒక నది పేరు.(అవును | కాదు).

2.3. 'అసురులు' అనగా దేవతలు .(అవును | కాదు) .

2.4. కోనేరు హంపి నైపుణ్యం సాధించిన ఆట చదరంగం.( అవును| కాదు)

2.5. బారిష్టరు పార్వతీశం ఇంటిపేరు వేమూరు వారు.(అవును | కాదు).

ప్రశ్న సంఖ్య 3. క్రింది పదాలను జతపరచండి - 5X1:5 మార్కులు

| 'క' విభాగం | 'గ' విభాగం |
|---|---|
| 3.1. (అ) ఏనుగు లక్ష్మణకవి. | (అ) దేశభక్తి |
| 3-2 (ఆ) చిన్నయ సూరి. | (ఆ ) కవికోకిల |
| 3.3.(ఇ) బోయ భీమన్న. | (ఇ) నీతి చంద్రిక |
| 3.4. (ఈ) గురజాడ అప్పారావు. | (ఈ) పాటల తోట |
| 3.5. (ఉ) గుఱ్ఱం జాషువా. | (ఉ) నీతి శతకం |

ప్రశ్న సంఖ్య 4. క్రింది వాక్యాల్లోని ఖాళీలను సరైన పదాలతో / సమాధానం తో పూరించండి ('ఒక విభాగం మాత్రమే ఎన్నుకొండి). 5x1=5 మార్కులు.

**'అ' విభాగం.**

4.1 'సుమతీ శతకం' రచించిన కవి పేరు……

4.2 "ఏ దేశమేగినా ఎందుకాలిడినా' అనే గేయాన్ని రచించిన వారు ……….

4.3 పర్యావరణం' అనగా …………. …………….

4-4 'క్షితి జాతము' అనగా………………………

4.5 బారిష్టరు పార్వతీశం నవలను రచించింది…………………..

లేదా

**'ఆ' విభాగం.**

4.1విద్య ……………..గుప్తమగు విత్తము.

4.2 గరుడుని తల్లి పేరు ……..

4.3 బదరికావనమందు…………,కలదు

4.4 'భారత దేశానికి ఒక జాతీయ పతాకం' అనే పుస్తకం రాసినది ……………..

4.5 బారిష్టరు పార్వతీశం నవలను రచించింది ……..

ప్రశ్న సంఖ్య 5.క్రింది పదాలకు పరియైన వ్యతిరేకార్థకబోధక పదాలను గుర్తించి రాయండి: 5x1= 5. మార్కులు

5.1విద్య ( చదువు | అవిద్య)

5.2 వైరం ( స్నేహం/ మోహం)

5.3 స్తుతించు ( పొగడు | నిందించు)

5.4 దేశి ( స్వదేశి/ విదేశీ )

5.5 ఆస్తికుడు ( దేవుడు | నాస్తికుడు)

ప్రశ్న సంఖ్య 6 .క్రింది పదాలలోని (శబ్దాల లోని ప్రకృతులకు వికృతులు, మరియు వికృతులకు ప్రకృతులు రాయండి .5 x 1 = 5 మార్కులు.

6.1విద్య

6.2 గొనము

6.3 అంబ

6.4 భక్తి

6.5 పున్నమి

ప్రశ్న సంఖ్య 7. క్రింది పదాలకు పర్యాయ పదాలు రాయండి. 5x1=5మార్కులు

7.1 స్వస్తి

7.2 వసుమతి

7.3 సూర్యుడు

7.4 మీను

7.5 కుమారుడు

ప్రశ్నసంఖ్య 8. క్రింది పదాలకు నానార్థాలు రాయండి. 5X1= 5 మార్కులు

8.1 కరము

8.2 మిత్రుడు

8.3 రాజు

8.4 ఉత్తరము

8.5 పంకజము

ప్రశ్న సంఖ్య 9. క్రింది జాతీయాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి. 5X1= 5 మార్కులు

9.1 కాకతాళీయం

9.2 పక్కలో బల్లెము

9.3 చరమ గీతం పాడు

9.4 ఉట్టి పడు

9.5 లోక కల్యాణము

ఆ' విభాగం

ప్రశ్నసంఖ్య 10. ఈ క్రింది వాటిల్లో ఒక వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి వివరించండి.2 మార్కులు

10.1 చిమ్మ చీకటిలో తూర్పు సెమ్మె మీద

లేదా

10.2 బంగరు పులుగుల వలె లేదా మబ్బులు విరిసినవి.

ప్రశ్నసంఖ్య 11. క్రింది పద్యపాదాల్లో ఒకదానిని ఎన్నుకొని గణ విభజన చేసి, అది ఏ పద్యపాదమో తెల్పండి. 2 మార్కులు

11.1 చదువని వాడజ్ఞుండగు జదివిన సదసద్వివేక చతురత గలుగుం

లేదా

11.2 అంధప్రక్రియ నుండు రాడు పలుకం డస్మ త్ప్రీతాపక్రియా

ప్రశ్న సంఖ్య 12. ఈ క్రింది వాటిల్లో ఏవేని రెండు సమాస పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేరు తెల్పండి. 2x1=2. మార్కులు

12.1 స్వర్గ లోకము

12.2 ప్రతిదినము

12.3 ధర్మార్థంబులు

12.4 యంత్ర భాష

ప్రశ్న సంఖ్య 13 .ఈ క్రింది వాటిలో రెండింటిని విడదీసి, సంధిపేరు రాయండి.2 మార్కులు

13.1 నరేంద్రుడు

13.2 ఒక్కొక్క

13.3 మొట్ట మొదట

13.4 దేవాలయం

ప్రశ్నసంఖ్య 12. ఈ క్రింది భాషాంశాల్లో 'రెండింటిని వివరించండి.2 మార్కులు

14.1 నామవాచకం

14.2 క్రియ

14.3 సంయుక్త వాక్యం

14.4 ఔప విభక్తికాలు

ప్రశ్న సంఖ్య 15. ఈ క్రింది వాటిలో రెండింటికి వ్యుత్పత్త్యర్థాలు రాయండి.2x1= 2మార్కులు.

15.1 నిర్జరులు

15.2 నరపాలకులు

15.3 వైనతేయుడు

15.4 ఖగము

ప్రశ్న సంఖ్య 16. క్రింది అంశాల్లో ఒకదాన్ని ఎన్నుకొని వంద పదాలకు మించని వ్యాసం  లేదా లేఖ రాయండి.5మార్కులు.

16.1 లలిత కళలు

16.2 వయోజన విద్య

16.3. మీ ఊరి బస్సు ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులను తొలగించడానికి సంబంధిత అధికారికి ఒక విన్నపం (అర్జి) రాయండి.

16.4. మీ ఇంట్లో జరిగే ఒక శుభకార్యానికి రావాలని మిత్రున్ని ఆహ్వానిస్తూ ఒక లేఖ రాయండి.

ప్రశ్న సంఖ్య 17.  ఈ క్రింది అపరిచ పద్యాన్ని  చదివి, క్లుప్తంగా భావాన్ని రాయండి ./ లేదాఅపరిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి?. 1x4= 4 మార్కులు

17.1 ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము నెపమెన్నక
సేయువాడు నేర్పరి సుమతీ!

లేదా.

17.2. ఈ క్రింది విషయాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

జానపద సాహిత్యం ప్రాచీనమైంది. జానపద సాహిత్యం మౌఖిక సాహిత్యమని, మౌఖికేతర సాహిత్యమని రెండు విధాలు. మౌఖిక సాహిత్యంలో గేయాలు, కథాగేయాలు, సామెతలు, పొడుపు కథలు, జానపద కథలు అనే దప విభాగాలు ఉన్నాయి. సామెతలు వచన విభాగానికి చెందినవి. తర తరాలు మానవులు అను భవాలకు సామెతలు ప్రతీకలు. సామెతల్లో పౌరాణిక సామెత ఆ లనీ, సాంఘిక. సామెతలనీ ఇలా ఎన్నో విభాగాలు ఉన్నాయి. సంక్షిప్తత' సామెత ప్రధాన లక్షణం. విస్తృతమైన భావాన్ని సామెత కేవలం ఒక చిన్న వాక్యంలో వెల్లడి చేస్తుంది

ప్రశ్నలు. ( 4x1 = 4 మార్కులు)

(1) ప్రాచీనమైన సాహిత్యం ఏది ?.

(2) జానపద సాహిత్యాన్ని ఎన్ని విధాలుగా విభజింపవచ్చు? అవి ఏవి?

(3) సామెతలు ఏ విభాగంలో చేరుతాయి ?.

(4) తరతరాల మానవుల అనుభవాలకు ప్రతీకలు ఏవి?.

ప్రశ్న సంఖ్య 18.ఈ క్రింది పద్యాల్లో ఒకనికి ప్రతి పదార్థ తాత్పర్యం రాయండి .5 మార్కులు

18.1పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్
మిత్రత్వంబున బుద్ధిసెప్పి దురితోన్మేషంబు వారింతు రే
శత్రుత్వంబుఁ దలంప రెట్టియెడ నా సౌజన్య రత్నాకరున్
బుత్రున్ లోకపవిత్రుఁ దండ్రి నెగులుం బొందింప నెట్లోర్చెనో
లేదా

18.2 ఘోరవికారసన్నిహిత కోపముఖంబులు దీ ప్తవిద్యుదు
ల్కారుణదారుణాక్షములు నై నిజదృష్టివిషాగ్ని నన్యులం
జేరఁగ నీక యేర్చుచుఁ బ్రసిద్ధముగా నమృతంబుచుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్

ప్రశ్నసంఖ్య 19. ఈ క్రింది వాటిల్లో రెండు ప్రశ్నలకు యాభై పదాలల్లో సమాధానాలు రాయండి.2x3=6

19.1గుఱ్ఱంజాషువా పొందిన బిరుదులు, సత్కారాలు వివరించండి.

19.2 శ్రీరాముడు విల్లు ఎక్కుపెట్టిన విధానాన్ని తెలుపండి?.

19.3 పర్యావరణ విపత్తుకు గల కారణాలు ఏమిటి?.

19.4 “దేశమంటే మట్టి కాదోయ్ “ అన్న గురజాడ భావాన్ని వివరించండి

ప్రశ్నసంఖ్య 20 . ఈ క్రింది వాటిల్లో ఒక ప్రశ్నకు వంద మాటల్లో సమాధానం రాయండి 1 x 6 = 6 మార్కులు

20.1 'శివ తాండవం' గురించి కవి వర్ణణ ఏమిటి?.

20.2. గరుత్మంతుడు సుపర్ణుడైన విధానాన్ని తెల్పండి ?.

ప్రశ్నసంఖ్య 21.ఈ క్రింది వాటిల్లో రెండు ప్రశ్నలకు యాభై మాటల్లో జవాబులు రాయండి.2 X 3 =6మార్కులు

21.1 పార్వతీశం ఇంగ్లండుకు ఎందుకు వెళదామనుకున్నాడు?.

21.2 కొలంబో నుండి పార్వతీశం తండ్రికి ఏమని ఉత్తరం రాశాడు?.

21.3 మార్సెయిల్సు హోటల్లో పార్వతీశం అనుభవాలేమిటి?.

21.4 టూమస్ కుక్ కంపెనీవారు పార్వతీశానికి కల్గించిన సౌకర్యాలేమిటి?.

ప్రశ్నసంఖ్య:22. ఈ క్రింది వాటిల్లో ఒక ప్రశ్నకు వంద మాటల్లో సమాధానం రాయండి .1 x 6 = 6 మార్కులు

22.1 బారిష్టరు పార్వతీశం రైలు ప్రయాణంలో పొందిన అనుభవాలను వివరించండి?

22.2 బారిష్టరు పార్వతీశం నవలలోని హాస్యం గురించి తెలుపండి?

Evaluation and Marking Scheme of Telugu Subject (205)
తెలుగు

మూల్యాంకన విధానం మరియు మార్కుల విభజన

సూచన : భాషా దోషాలు ఉండరాదు

(1) ప్రతి ప్రశ్నకు మార్కులు కలవు

iii) కొన్ని ప్రశ్నలకు వికల్ప విభాగములుకలవు

(iv) వివరణాత్మక సమాధానాల్లో వ్యక్తీకరణభాషా శైలికి ప్రాధాన్యత ఇవ్వగలరు

1.0 బహుళైచ్ఛిక ప్రశ్న-జవాబులు: 10x1= 10

1.1 దధీచి

1.2 iv, iii, i, ii.

1.3 అంతర్జాతీయ మైత్రి

1.4 సవర్ణదీర్ఘ సంధి

1.5 పుట్ట పర్తి

1.6 పద్మ భూషణ్

1.7 కొయ్య

1.8 సువాసన

1.9 పూనా

1.10 అన్నం

2.0 . వాక్యభావార్థం/ సమాధానం నిర్ణయించుట 5x1=5

2.1. అవును.

2.2 కాదు.

2.3 కాదు.

2.4 అవును.

2.5 అవును.

3.0. జత పరుచుట 5x15.

3.1 (అ) ఏనుగు లక్ష్మణకవి. (ఉ) నీతి శతకం

3-2 (ఆ) చిన్నయ సూరి. (ఇ) నీతి చంద్రిక

3.3.(ఇ) బోయ భీమన్న. (ఈ) పాటల తోట

3.4. (ఈ) గురజాడ అప్పారావు. (అ) దేశభక్తి

3.5. (ఉ) గుఱ్ఱం జాషువా. (ఆ ) కవికోకిల

ప్రశ్నసంఖ్య4. ఖాళీలు పూరించుటవిద్యార్థులు ఏదైనా ఒక విభాగం మాత్రమే ఎన్నుకొని సరియైన సమాధానం రాయాలి5x15.

' అ విభాగం

4.1. బద్దెన

4.2. రాయప్రోలు సుబ్బారావు

4.3. మన పరిసరాలు

4.4. భూమిలో పుట్టినది - చెట్టు

4.5. మొక్క పాటి నరసింహశాస్త్రి

ఆ' విభాగం

4.6.నిగూఢ

4.7. వినత

4.8. కాసారంబు

4.9. జ్ఞానానికి

4.10 యన్. జి. ప్రిచార్డ్

5.0. వ్యతిరేక పదాలు  గుర్తించి రాయుట  5 X 1=5

5.1 విద్య X అవిద్య

5.2. వైరం X స్నేహం

5.3. స్తుతించు X నిందించు

5.4. దేశి X విదేశీ

5.5. ఆస్తికుడు x నాస్తికుడు .

6.0 వ్యతిరేక పదాలు రాయుట (గుర్తించుట) గుర్తించి అవిద్య

6. ప్రకృతులకు- వికృతులు లేదా విశృతులకు ప్రశృతులు 5x1=5

6.1 పున్నమి - పూర్ణిమ

6.2.అంబ - అమ్మ

6.3. విద్య -విద్దె

6.4. బత్తి- భక్తి

6.5. గొనము- గుణము

7.0 పర్యాయ పదాలు - రెండు లేదా మూడు పదాలు 57x1=5

7. 1. స్వస్తి -ముగింపు, అభినందన

7. 2. వసుమతి - భూమి ,పుడమి ,ధరిత్రి, ఇల

7.3. సూర్యుడు- దినమణి ,రవి, భాస్కరుడు, మిత్రుడు

7.4 మీను - చేప, ఝషము ,జలచరము, జలపుష్పం

7.5 కుమారుడు - పుత్రుడు ,సుతుడు ,నందనుడు, తనూజుడు

8.0 నానార్థములు - రెండు లేదా అంతకంటే ఎక్కువ .5X1-5

8.1 కరము- చెయ్యి,కిరణం, తొండం, కప్పం, గాడద.

8.2 మిత్రుడు - స్నేహితుడు,సూర్యుడు ,శత్రు దేశపు రాజు

8.3 రాజ- భూపాలుడు ,విష్ణువు, కోతి, గుర్రం

8.4. ఉత్తరము – లేఖ, జవాబు ,దిశ, ఉత్తరపు దిక్కు

8.5 పంకజము - కమలం, పురుగు,

9.0 జాతీయాలకు అర్థాలు రాసి, సొంత వాక్యాలు రాయుట.

9-1. అనుకోకుండా.

9.2. మిక్కిలి ప్రమాదకరమైన శత్రువు

9.3. ముగించు, అరిగట్టు

9.4. బాగా కనిపించు, అదే మోననిపించు.

95. సమాజానికి శుభమైనది.

10.0 అలంకారాన్ని గుర్తించిలక్షణ సహాతంగా వివరించుట 1x2=2.

10-1 రూపకాలంకారం :

10-2. ఉపమాలంకారం :

11.0 (i) ఛందస్సు -పద్యపాద పదాల్లో గురువు, లఘువులను గుర్తించి, గణాలను సూచించుట = 1. మార్కు.

(ii )అది ఏ పద్యపాదమో తెలిపి, వివరించుట. 1..

11.1 చంపక మాల పద్యం . న, జ, భ, జ, జ, జ, ర

11.2. శార్దూలం  పద్యం :మ, స, జ ,స, త ,త ,గ

12.0 ఏదేని రెండు సమాస పదాల అర్థవంతంగా విగ్రహ వాక్యాలు రాసి, అది ఏ సమాసమో వివరించుట

12-1. స్వర్గమను పేరుగల లోకము .సంభావానా పూర్వపద కర్మధారయ సమాసం

12.2 ప్రతి దినము  -ప్రతిదియైన దినము .అవ్యయీ భావ సమాసం

12.3 ధర్మమును, అర్థమును . ద్వంద్వ సమాసము

12.4 యంత్ర భాష = యంత్రము యొక్క భాష ,షష్ఠీ తత్పురుష సమాసం •

13.0  ఏవేని రెండు పదాలను అర్థవంతంగా విడదీసి, సంధి పేరు తెలుపుట: 172 -

13.1. నర  + ఇంద్రుడు = గుణసంధి

13.2. ఒక్క + ఒక్క =  అత్త్వ సంధి,

13.3 మొట్ట మొదట = మొదట +మొదట = ఆమ్రేడిత సంధి

13.4. దేవ  + ఆలయం = సవర్ణ దీర్ఘ సంధి -

14.0  భాషాంశాల్లో ఏవేని రెండింటిని ఉదాహరణ సహితంగా వివరించుట.

14.1. పేరు,జాతిని సూచించే పదాలు. ఉదా- రామారావు, గోదావరినది

14.2 : రెండు లేదా అంతకన్న ఎక్కువ వాక్యాలను ఒక సముచ్చయంతో కల్పి ఒకే వాక్యంగా రాస్తే ఆ వాక్యాన్ని సంయుక్త వాక్యం అంటారు
రవి, రమణా  కలిసి బజారుకు వెళ్ళి బట్టలు కొన్నారు.
రవి, రమణ బజారుకు వెళ్ళారు.
రవి, రమణ, బట్టలు కొన్నారు.

14.3 క్రియ- పనిని  తెలియ చేయు పదాలు. వండడం .రాయడం .చేయడం .

14.4 ఇ, ంటి, తి ,టి అనేవి ఔపవిభక్తులు .ఇవి విభక్తికి ముందు పదంతో చేరుతాయి: చెల్లెలు - చెల్లెలి

రవి, రమణ, బట్టలు కొన్నారు

15.0 ఏవేని రెండింటికి వ్యుత్పత్త్యర్థాలు రాయుట = 2

15.1 జర (ముసలి తనము)లేని వారుదేవతలు, సురులు

15.2 నరులను పాలించువారు రాజులు .

15.3 వైనతేయుడు = వినితా తనయుడు| పుత్రుడు15.3. గరుత్మంతుడు

15.4 ఖగము = ఆకాశంలో సంచరించేది - పక్షి